**రూ. 12,000 కోట్లతో ఐపీఓకు వస్తున్న ఫోన్‌పే**

ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే త్వరలో భారీ ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లలోకి అడుగుపె ట్టనుంది. మదుపర్ల నుంచి రూ. 12,000 కోట్లను సేకరించే లక్ష్యంతో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఫోన్‌పే డ్రాఫ్ట్ పేపర్లు అందజేసినట్టు తెలుస్తోంది. భారతీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయ్యేందుకు ప్రీ-ఫైలింగ్ మార్గంలో ఐపీఓ కోసం దాఖలు చేసినట్టు సమాచారం. ఆఫర్ ఫర్ సేల్ విధానంలోనే నిధుల సమీకరణ చేపట్టనుంది. ఐపీఓ పరిమాణంపై కంపెనీ పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వనప్పటికీ, దాదాపు రూ. 11,000 నుంచి రూ. 12,000 కోట్ల వరకు సేకరించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.



ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## జీఎస్టీ సంస్కరణలు ఆగవు..!

- ప్రజలపై పన్నుల భారం మరింత తగ్గిస్తాం
- కాంగ్రెస్ పాలనలో ట్యాక్స్ లూటీ
- సామాన్యులపై విపరీతంగా పన్నులు
- ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

3



## రైలు నుంచి అగ్ని వర్షం

- అగ్ని-ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం
- డీఆర్‌డీఓ అరుదైన ఘనత
- మిస్సైల్ పరిధి 2,000 కిలోమీటర్లు
- స్థిరమైన ప్రదేశం నుంచి కాకుండా పట్టాలపై పరుగులు తీస్తున్న రైలు నుంచి మిస్సైల్‌ను పరీక్షించడం భారత క్షిపణి తయారీ రంగంలో ఒక కీలకమైన మైలురాయి
- క్షిపణులను దేశంలో ఎక్కడికైనా రైలులో సులభంగా తరలించే సామర్థ్యాన్ని భారత్ సాధించడం గమనార్హం

## పార్టీ పరిశీలకులతో అగ్రనేతలు భేటీ

డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం 22 మంది పరిశీలకులతో వారు భేటీ అవనున్నారు

3

# తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

- వచ్చే ఏడాది నుంచి పథకం అమలు చేస్తాం: సీఎం రేవంత్
- తమిళనాడులో ఈ పథకం నా హృదయాన్ని తాకింది
- కరుణానిధి స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు
- ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం అమలు
- చెన్నైలో 'విద్యలో ముందంజలో తమిళనాడు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,

తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు' కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు. కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు - మిగతా2లో



## ఎన్నికలే ఎజెండా..

- పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కీలక భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక పోరుపై దిశానిర్దేశం
- జిల్లా నేతలతో కేటీఆర్,హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్
- బతుకమ్మ ద్వారా సర్కారును ఎండగట్టాలని ఆదేశం

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఎర్రవల్లి నివాసంలో గురువారం జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ - మిగతా2లో

# స్థానిక పోరుకు సై

## సర్వం సిద్ధం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

- ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీలతో లేఖ అందిన వెంటనే షెడ్యూల్, నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు
- ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాతే పంచాయతీలకు...
- నేడు సీఎం రేవంత్‌రెడ్డితో పీఆర్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ డైరెక్టర్ భేటీ అయ్యే అవకాశం
- ప్రత్యేక జీవో జారీపై స్పష్టత వచ్చే అవకాశం



హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభు త్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికల తేదీల నిర్వహ ణపై లేఖ అందిన వెనువెంటనే ఎన్నికల షెడ్యూల్‌తోపాటు నోటిఫికేషన్ జారీకి రెడీగా ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం - మిగతా2లో

## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ జైలుకెళ్లక తప్పదు

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు
- ఇంకేం చూసి ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తారు?

2



# సర్కారు చేతికి మెట్రో రైలు



- కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య చర్చల్లో అంగీకారం
- బ్యాంకుల నుంచి ఆ సంస్థ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వానిదే
- మరో రూ.2 వేల కోట్లు ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం

హైదరాబాద్

హైదరాబాద్ మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రభుత్వం చేతిలోకి రానుంది. మెట్రో రైలును కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య గురువారం జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. గత కొన్ని రోజులుగా పలు ప్రత్యామ్నా యాలపై చర్చలు జరగగా... గురువారం జరిగిన చర్చల్లో తుది నిర్ణయానికి వచ్చారు. మెట్రో రైలు కోసం బ్యాంకుల నుంచి ఎల్ అండ్ - మిగతా2లో

# నూతన తేజస్సు



- రూ.62,370 కోట్లతో 97 తేజస్ ఎంకే-1ఏ ఫైటర్ జెట్ల కొనుగోలు
- హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో రక్షణ శాఖ ఒప్పందం
- ఏటా 11,750 మందికి ఉద్యోగాలు, ఉపాధి

3

# భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**తహసిల్దార్ కార్యాలయం నుండి వచ్చే ప్రతి ఫైల్ నిర్ణీత ప్రొఫార్మాలో పంపాలి.**

**ఆర్డీఓలు, తహసీల్దార్లతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమీక్ష.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట, వెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా లోని ఆర్ డి ఓ లు, తహశీల్దార్ల తో కలెక్టరేట్ సమావేశమందిరంలోభూభారతి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నిర్ణీత ప్రొఫార్మాలో అవసరమైన పూర్తి వివరాలు జత చేసి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ కు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తీ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు . నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీలకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత స్థలాలను పరిశీలించి విచారణ జరపాలని అధికారులకు సూచించారు. వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, జీఐఎస్ ఆధారిత సర్వే డిజిటైజేషన్ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి, భూ రికార్డులను పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనామాలు కు సంబంధించి పూర్తి వివరాలతో వచ్చిన దరఖాస్తు అన్నిటికి సంబంధించిన ఫైళ్లను అన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు .కలెక్టరేట్ కు వచ్చిన ఫైళ్లను కలెక్టరేట్ కు సంబంధించి సెక్షన్ అధికారులు క్షుణ్ణంగా సెక్షన్ అధికారులు వచ్చిన ఫైల్ కు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ఫైల్ నోట్లు రాసి సిద్ధం చేయాలన్నారు . ఒకవేళ ఫైల్ రిజెక్షన్ అయితే ఎందుకు రిజెక్షన్ చేశాము, అన్న వివరాలు సైతం నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు . తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయాల నుండి వచ్చిన ఫైళ్లను జిల్లా స్థాయిలో రూపొందించిన నిర్ణీత ప్రొఫార్మ



ప్రకారం సంబంధిత ఫైల్స్ రానున్న 15 రోజుల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి / జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , అందోల్ ఆర్డీఓ పాండు , సంగారెడ్డి ,జి.రాజేందర్ ,జిల్లా లోని తహసీల్దార్లు పాల్గొన్నారు .


# గట్టుప్పలలో కొత్త టెక్స్‌టైల్స్ షాప్ ను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు,

**ఫౌండేషన్ అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్**

**గట్టుప్పల్ ప్రభాతసూర్య 25 ప్రారంభించిన** ఈరోజు గట్టుప్పల మండల కేంద్రంలో శ్రీ పద్మావతి టెక్స్‌టైల్స్ అనే నూతన బట్టల షాపును బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, ఫౌండేషన్ అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి టెక్స్‌టైల్స్ ప్రొప్రైటర్ మాదగాని పద్మ వెంకటేష్ గౌడ్ ఆతిథ్యమందించారు. ముఖ్య అతిథులుగా గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాధం, నామపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్, మాజీ సర్పంచ్ పోరిడి ముత్తారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భీమగాని మల్లేష్ గౌడ్, పగిళ్ల శంకర్, బి.ఆర్.ఎస్ నాయకులు కర్నాటి అబ్బయ్య, మాదగాని గోపాల్



గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, దోర్నాల అమరేందర్, సందీప్, నవీన్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.



# ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థ ను ఓ వైపు చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను కొనసాగిస్తున్నాం

**గత ప్రభుత్వం ప్రాజెక్టు ల పేరు మీద చేసిన అప్పుల ను కడుతూనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం**

**రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్య నాయకుల సమావేశం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ):**స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియ పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో వున్న నాయకులతో సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణి, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్



కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విదంగా వివరించాలని అన్నారు.. ఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని, మరో వైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు... గత పాలకులు చేసిన పాపాలకే ఇపుడు



ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు... ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వం తో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని అన్నారు.. గ్రామ స్థాయి లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అనుసరించాల్సిన అంశాల పై కూలంకషంగా చర్చించారు.. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# పరిసరాల పరిశుభ్రత ఒక్కరి బాధ్యత

**-దివిస్ పారిశ్రామిక కార్మికుల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమం...**

**-మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి**

**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య:** ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ పురపాలక సంఘంలో స్వచ్ఛత హి సేవ- 2025 కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ " కార్యక్రమాన్ని దివిస్ పారిశ్రామిక కార్మికుల సహకారంతో జాతీయ రహదారి - 65 విజయవాడ- హైదరాబాద్ వెళ్లే రహదారి టికే విలాస్ దగ్గర నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త చెదారాన్ని దివిస్ పరిశ్రమ కార్మికులు, మున్సిపల్ కార్మికుల శుభ్రం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా చౌటుప్పల్ పుర కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ఇట్టి స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో




వీరందరూ భాగస్వాములైనందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు. అదేవిధంగా పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇండ్లలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు . పట్టణ ప్రజలు తమ పరిసరాలను పనిచేసే కార్యాలయాల పరిశుభ్రతకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్క మనిషి పరిశుభ్రత కోసం రోజుకో గంట




సమయం కేటాయించాలని తెలిపారు. అనంతరం కమిషనర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో దివిస్ సుధాకర్, కిషోర్, శివప్రసాద్, దివీస్ పారిశ్రామిక కార్మికులు,మేనేజర్ అంజయ్య ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, వార్డ్ ఆఫీసర్లు , వాటర్ మాన్ లు, పారిశుద్ధ సిబ్బంది ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**-బిజెపి మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్**

**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షంలో భాగంగా గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ప్రవాస్- బూత్ స్థాయిలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చౌటుప్పల్ అనంతరంమండలం, జై కేసారం గ్రామంలో 1,2,3,4, బూతులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బత్తుల జంగయ్య గౌడ్, చినుకని మల్లేశం యాదవ్, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, రాధారపు సత్తయ్య, మందుల బీరప్ప, పల్లె వెంకటయ్య, మోటె నర్సింహ, బండి మల్లేష్, అలకుంట్ల రమేష్, తాటి శ్రీనివాస్, రుద్రారం కిష్టయ్య, అల్మాస్పేట గౌతమ్, చౌట సంపత్, కర్నాటి శివప్రసాద్ గౌడ్, బాలకృష్ణ, శివ, కొండూరు వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## కరంటోతు శంకర్ నాయక్ సేవలు మరువలేనివి

**తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండలంలోని కడప గండి తండా గ్రామ పంచాయతీకి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ సాల శంకర్ నాయక్ సేవలు మరువరానివి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ గురువారం కడప కండి తండా మాజీ సర్పంచ్ సాల భర్త శంకర్ నాయక్ ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి వ్యవసాయ భూమి వద్ద విగ్రహం ఆవిష్కరణకు హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు.కరంటోతు శంకర్ నాయక్ గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గ్రామ అభివృద్ధికి వారు నిరంతరం పాటుపడి గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించినరని కొనియాడడం జరిగింది. గ్రామ సర్పంచి గా తన భార్య కరెంటు సాలా ను ఏకగ్రీవంగా గ్రామస్తులందరి సహకారంతో చేసుకుని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకొనిపోయి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది గ్రామానికి ఉత్తమ సర్పంచ్ అవార్డును సాధించడం జరిగింది. గ్రామంలో అభివృద్ధి చేసిన పనులకు ప్రభుత్వ బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడం వలన అనారోగ్యం పాలై వారు అర్ధాంతరంగా మరణించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధవోని శ్రీనివాస్ గౌడ్, కరంటోతు గణేష్, జగ్రామ్ రవి, రాజు,రాము, శ్రీను, నవీన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**-మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి**



**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య:** స్వచ్ఛతా హి సేవ -2025 కార్యక్రమంలో భాగంగా గురువారం చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిశుద్ధ కార్మికులకు అందరికీ దుస్తువులు, రెయిన్ కోట్ లను కమిషనర్ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను కొనియాడారు. అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మెప్మా టిఎంసి కవిత, జవాన్ నరసింహ, అంజయ్య,పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ కార్మికులు, వాటర్ సప్లై విభాగం కార్మికులు పాల్గొన్నారు.

## కాత్యాయిని దేవి అవతారంలో వాసవి మాత



**పెబ్బేరు సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజైన గురువారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కాత్యాయనీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు తెల్లవారుజామున నుంచి మూలవిరాట్ తో పాటు ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు అనంతరం పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పురుషులు యువకులు చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుగురు దంపతులు పూజలో కూర్చొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో దాదాపు 700 మందికీ పైగా అన్న ప్రసాద వితరణ చేశారని ఆలయ కమిటీ తెలిపారు

## శిల్పారామం లో దసరాఉత్సవాలు....







మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ లో నీ శిల్పారామంలో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటు చేశారు . బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువారం "నవదుర్గామృతం" భరతనాట్య నృత్య ప్రదర్శన గురువు శ్రీమతి గౌతమీ రవిచంద్ర శిష్య బృందం ఎంతగానో అలరించింది. నవదుర్గలుగా గాయత్రీ, నవ్య, మౌనిక, జోషునికా, నిఖిల , శ్రీనిధి,సుభిక్ష, మీనాక్షి, జెస్సిదేవి లు నర్తకీమణులుగా సానియా, ఇందిరా, వసంత, దీక్ష, రష్మిక, వర్ష , జయశ్రీ, షణ్ముఖి, తన్వి, విహా, కౌశిక, ప్రవల్లిక, కాత్యాయని, దేవాంశ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# అబ్బనగోని ముకేశ్ యాదవ్ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

చలమల్ల కృష్ణారెడ్డి సంస్థాన్

**నారాయణపురం,సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అబ్బన గోని ముకేశ్ యాదవ్ మృతి చెందాడు. వారి మరణవార్త తెలుసుకొని... వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. నారాయణపురం గ్రామంలో వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ....కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు -చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమం లో సీనియర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరు నరసింహ, చెక్క




నరసింహ,బోయిని నరసింహ, బొడ్డుపల్లి యాదయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ మండల శాఖ అందే నరేష్,చింతల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 9న నల్లగొండ హజ్రత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో పెద్ద గడియారం సమీపంలో ఉన్న గంగా జమున తహజీబ్ ప్రతీకగా హజ్రత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాల గోడపత్రిక ను ఆవిష్కరించిన అధికారులు, గుమ్మల మోహన్ రెడ్డి కమిటీ సభ్యులు గంధం ఊరేగింపులో పాల్గొనున్న మంత్రి కోమటిరెడ్డి. ఉర్సు కమిటీ మరియు ఇనాంధారులు-ముతవల్లిలా ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఘనంగా ఉర్స్ వేడుకలు ఘాటు రోడ్డుపై కొందరి రాజకీయ అడ్డంకులపై గుమ్మల మోహన్ రెడ్డి ఎద్దేవా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఈ 30 రోజుల ఉత్సవాల్లో అక్టోబర్ 9న మంత్రి చేతుల మీదుగా గంధం ఊరేగింపు ప్రారంభం10న దీపాలంకరణ, 11న ప్రముఖ ఖవ్వాలి కార్యక్రమం దర్గా ప్రాంగణంలో మౌలిక వసతుల సదుపాయాలు ఏర్పాటుపై మున్సిపల్ అధికారి అశోక్ కు నివేదిక సమర్పించిన ఇనాంధార్లు, ముతవల్లీలు, ఉర్సు కమిటీ సభ్యులు తదితల్లి పాల్గొన్నారు.


## ఆగి ఉన్న కారుని లారీ డి





**పెబ్బేర్ సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో గురువారం ఉదయం 9 గంటల సమయంలో విజయ్ కుమార్ రెడ్డి తన సొంత కారులో తండ్రికి ఆరోగ్యం బాగాలేక కర్నూల్ ఆస్పత్రికి పోయి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నము 12:45 గంటలకు నేషనల్ హైవే నుండి పెబ్బేర్ లోపలికి రోడ్డు దాటేందుకు రోడ్డు మధ్యలో నిలబడి ఉన్న కారు ను. కర్నూల్ నుండి వస్తున్న 9516 లారీ వేగంగా వచ్చి కారు వెనుక భాగంలో ఢీకొట్టగా కారు తిరిగి డివైడర్ కొట్టుకున్నది పూర్తిగా డ్యామేజ్ అయింది కారులో ఉన్న డ్రైవర్ మరియు ముగ్గురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్ విజయ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 దివ్య తెలిపారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి పరిధిలోని వార్డ్ నెంబర్ 14 లో గల 120 వికర్ సెక్షన్ కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.12,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. గురువారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , పాక్స్ చైర్మన్ గారిశే రాజు , పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర ,ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

## అబ్బన గొని ముఖేష్ యాదవ్ మృతి బాధాకరం

వారి మృతదేహానికి నివాళులర్పించి 5000 రూపాయలు అర్థిక సమయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అబ్బనగోని ముకేష్ యాదవ్ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. చౌటుప్పల్ లో గవర్నమెంట్ హాస్పిటల్ లో వారి మృతదేహానికి నివాళులర్పించిన 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ అలీ, మాజీ ఎంపీటీసీ



బచ్చన గోని గాలయ్య, గుండమల్ల మల్లేష్, చెరుకు పెల్లి శివ తదితరులు పాల్గొన్నారు

# తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్

-మండల వైద్యాధికారి డాక్టర్ కాటమరాజు

**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తంగేడుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలను మండల వైద్యాధికారి డాక్టర్ కాటం రాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ బతుకమ్మ సంబరాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం మనోహర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎల్ యశోద, పి ఓ ఎల్ సి డి డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యభాగమని తెలిపారు.బతుకమ్మలోని వర్ణాలను మన జీవితాలలో పండించుకోవాలని, అందరూ కలిసికట్టుగా సమైక్యంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని కోరారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మహిళలు చేస్తున్న సేవలను కొనియాడారు. బతుకమ్మ సంబరాలు లాగా వారి జీవితాలలో



కూడా రంగులు నిండి ఉండాలని, వారు ప్రతి విషయంలో ముందుకు వెళ్ళాలని తెలిపుతూ అందరికీ ముందస్తు బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం హెచ్ ఓ ఎల్ యశోద , పి ఓ ఎల్ సి డి డాక్టర్ యం. సుమన్ కళ్యాణ్, మండల వైద్యాధికారి డాక్టర్ కాటం రాజు, డాక్టర్ సంపత్ కుమార్, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు...

మాదాపూర్ ప్రభాత సూర్య :పండిట్ దీన్ దయాల్ ఆలోచనలు, ఆయన చేసిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో సమాజం ముందుకు సాగాలనీ సేవా పక్షం కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగల రాధాక్రిష్ణ యాదవ్ అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ లో "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి రాధాక్రిష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం మన కర్తవ్యంగా భావించాలనీ కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డివిజన్ సెక్రటరీ శ్రీగిరి సత్యనారాయణ, డివిజన్ ప్రెసిడెంట్ గోలి వేణుగోపాల్ రెడ్డి, సేవా పక్షం కన్వీనర్ మహేంద్ర యాదవ్, డివిజన్ సెక్రటరీ రాగిణి కిరణ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్న శ్రీశైలం కురుమ, జిల్లా ఐ.టీ కో-కన్వీనర్ నాయిని ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గురు యాదవ్, మురళి, ముకేశ్, స్థానిక వాస్తవ్యులు పెండ్యాల రంజిత్ కుమార్, మహేష్ రవ్వ, అల్లాడి ప్రవీణ్, గోంగూలూరి ప్రవీణ్ రెడ్డి, కిరణ్ అంచురి, నరేంద్ర, మధుకర్ రెడ్డి మరియు సహకరించిన అన్ని నాయకులు, కార్యకర్తలకు




హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లూ తెలిపారు.

## ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి కాలుష్యాన్ని కాపాడండి

భారతీయ జనతా పార్టీ పథకాలను

ప్రజల్లో వివరిస్తున్న బిజెపి నాయకులు

**పెబ్బేరు సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు



జరుగు సేవా పక్షంలో భాగంగా మహనీయుడు భారతీయ జన సంఘం 10 వ అధ్యక్షుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి ఉత్సవంలో భాగంగా మహనీయునికి నివాళిగా ప్రతి వార్డు వార్డు లో తిరిగి రెండు మొక్కలు నాటుతూ నివాళు లు అర్పిస్తూ. భారతీయ జన సంఘ్ నుంచి ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం ప్రజా సంక్షేమం ప్రజల కోసం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంలో ఐదు ఆరు ఏడు వార్డులలో జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమాన్ని వార్డుల్లో నిర్వహించారు .. ఉదయం నుంచి రైతులతో మహిళలతో వ్యాపారస్తులతో మాటా మంతి కార్యక్రమం నిర్వహిస్తూ బీజేపీ పార్టీ ప్రజాసేవకు చేస్తున్న సేవలను వివరిస్తూ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్. మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు . సెక్రెటరీ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్ మోతే రాఘవేంద్ర .సీనియర్ నాయకులు కార్తీక్ చారి బూత్ అధ్యక్షులు బలరాం .భరత్ చంద్ర హరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత్ మాతాకీ జై సేవా పక్షంలో భాగంగా గురువారం మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త విలేజ్ లోని పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ గారి జయంతి జరపడం జరిగింది మొక్కలు నాటడం జరిగింది అదేవిధంగా గుర్నాథ్ చెరువు లో కూడా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు జిల్లా ఎస్టీ మోర్చా జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ రాజేష్ గౌడ్ వినోద్ యాదవ్ డివిజన్ ఉపాధ్యక్షులు కొంచెం శివరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాజి రావు శ్రీను బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు బసవ శివ ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి జాజిరావు రాము డివిజన్ సీనియర్ నాయకులు ప్రేమ్ జీ రాహుల్ ప్రకాష్ మహేష్ వెంకట్ రవీందర్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మొదలగునవారు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ లోని ముక్తా మహబూబ్ పేట్ గ్రామ వాసులకు బతుకమ్మ లు నిమజ్జనం చేయడానికి వీలు లేకుండా ఇరిగేషన్ అధికారులు చెరువును తవ్వేయడం తో గ్రామస్థులు చందానగర్ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు గురువారం చెరువును సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. చెరువు కట్టపై నుండి నిమజ్జనం చేయడానికి, మహిళలు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని ఏ ఈ సంతోష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో నాగులు గౌడ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జే. శ్రీను, వినోద్, విజేందర్ పి.బసవ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్ బ్రదర్స్ టీ స్టాల్ ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 25 ప్రభాకర్ సూర్య** నల్లగొండ పట్టణం బి టి ఎస్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఎస్ ఆర్ గార్డెన్ ప్రక్కన గురువారం ఆర్ఆర్ ఆర్ బ్రదర్స్ టీ స్టాల్ ని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, జూకూరి రమేష్ లు ప్రారంభించి మాట్లాడారు ఈ యొక్క టీ స్టాల్ లో చక్కర టి, బెల్లం టి, కాఫీ, స్ట్రాబెరీ మిల్క్ స్నాక్స్ రుచికరమైన నాణ్యత గల ఆహార పదార్థాలు లభించును అని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పాశం సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ పాషా, టీ స్టాల్ నిర్వాహకులు తిరుమలయ్య, వజ్రమ్మ, రవిచంద్ర రవితేజ ఏపూరి రవివర్మ, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం





**నల్గొండ సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం బొట్టుగూడ నటరాజ్ థియేటర్ ఎదురుగా గురువారం డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మనోజ్ రెడ్డి, లు ప్రారంభించి మాట్లాడారు. ఈ యొక్క హాస్పటల్లో వివిధ రకాల వైద్య నిపుణులు కలరు డాక్టర్ సౌజన్య దంతాల వైద్య నిపుణులు, డాక్టర్ మనోజ్ రెడ్డి చిన్నపిల్లల వైద్యనిపుణులు, డాక్టర్ సునీల్ కుమార్ జనరల్ ఫిజీషియన్, సంధ్య చిగుళ్ళు మరి దంత సమస్యల వైద్య నిపుణులు ఈ యొక్క హాస్పటల్లో మౌలిక వసతులు అత్యధిక టెక్నాలజీతో శస్త్ర చికిత్సలు చేయబడునని డాక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకన్న గోవర్ధన్, హరి, శరత్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా

కాత్యాయని దేవి అంకరణలో

అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 25(ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో శరణ నవరాత్రి సందర్భంగా నాలుగవ రోజు కాత్యాయని దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అనంతరం అన్నప్రసాదల సేవ కూడా చేపట్టడగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య):** ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది,తదనంతరం నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం ముందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండమీది



కిరణ్,జిల్లా నాయకులు నందగిరి జగత్ కుమార్, గొల్లూరి యాదగిరి సాగర్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు ఎలిజాల శీను, సుర్వి వెంకటేష్ గౌడ్,



కార్యదర్శిలు జక్కర్తి నరసింహ ముదిరాజ్, నర్రి లక్ష్మీనరసింహ, బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ల గిరిబాబు గౌడ్, గంజి సునీల్, అంతటి శ్రీనివాస్ గౌడ్, పందుల వెంకటేష్ గౌడ్, దోటి అనిల్ తదితరులు పాల్గొన్నారుబి

## జానకమ్మ చెరువులో గంగకు పూజలు చేసిన

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెర్వులో గంగకు పూజలు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకమ్మ చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ఆనందం తో గంగకు పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఎండీ అక్బర్ అలీ డీసీసీ కార్యదర్శులు నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, , ఫిషరీష్ కమిటీ నాయకులు రాసమళ్ళ యాదయ్య, అంతటి స్వామి, బద్దం జంగయ్య, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కడారి”కి కన్నీటి వీడ్కోలు..

గోపాల్ రావు పల్లెలో విషాదఛాయలు

నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు

ఎర్రబారిన గోపాలరావు పల్లె...వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాజరైన విప్లవాభిమానులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాత సూర్య) :** మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణ రెడ్డి మరణంతో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కడారి సత్యనారాయణ రెడ్డి మృతదేహం గురువారం స్వగ్రామం చేరింది. పలు పార్టీల, ప్రజాసంఘాలు నాయకులు కడారి స్వగ్రామం లో గురువారం నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల నాయకులు గాదె ఇన్నయ్య, విరసం కార్యదర్శి పాణి, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకురాలు పద్మతో పాటు సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సత్యనారాయణ రెడ్డి కి నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కళామండలి కళాకారుల విప్లవ పాటలు గోపాల్ రావు పల్లెలో మారుమోగాయి. ఈ సందర్భంగా గాదే ఇన్నయ్య తో పాటు పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన హత్యాకాండ అని బూటకపు ఎన్కౌంటర్ లో సత్యనారాయణ రెడ్డిని చిత్రహింసలు చేసి కాల్చి చంపారని ఆరోపించారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. అంచలంచెలుగా ప్రజా పోరాటాలలో నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ మావోయిస్టు కేంద్ర పార్టీ స్థాయికి ఎదిగారని అన్నారు. ద్రోహుల సమాచారంతో కామ్రేడ్ కడారి సత్యనారాయణరెడ్డి తోపాటు మరో కేంద్ర కమిటీ సభ్యులు రాజు ను చత్తీస్గడ్ నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ సరిహద్దుల్లో బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపారని ఆరోపించారు. విప్లవ అభిమను లు కడసారి కన్నీళ్ళతో జోహార్లు అర్పించారు. గ్రామస్తులు కడారి కి పూర్వం గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తుచేసుకుంది కంటతడి పెట్టారు. గోపాల్ రావు పల్లి గ్రామం ఎర్రజెండాలతో రెపరెపలాడింది. ప్రజా కళామండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలాపించి కడారి కి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో భారత్ బచావో జాతీయ అధ్యక్షులు, ఇన్నయ్య, విరసం నాయకులు పాణి, అమరవీరుల బంధువిత్రుల కమిటీ నాయకురాలు పద్మ కుమారి భారీ సంఖ్య లో విప్లవ అభిమానులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్

పురస్కారాల పులిపాటి
-మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేత






**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** ప్రతి కదలిక నిస్వార్థంతో కూడినదే అయితే గుర్తింపు దానంతట అదే వస్తుంది. పది మందికి సాయపడే మనసే ఉంటే ప్రశంశలు వాన జల్లులా కురుస్తాయి. సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ విశిష్ట సేవలతో నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా వాగ్దేవి విశిష్ట సేవా పురస్కారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ విద్యా సంస్థల అవార్డు”ను అందుకున్న ప్రఖ్యాత వ్యక్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ అమ్ముల పొదిలోకి మరో పురస్కారం వచ్చి చేరింది. సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ జీ తెలుగు అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం జీ తెలుగు యాజమాన్యం ఈ పురస్కారాన్ని పులిపాటికి ప్రదానం చేసింది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సినీ దర్శకుడు హరి శంకర్ ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి జీ తెలుగు చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ లు జీ తెలుగు అచీవర్స్ అవార్డును పులిపాటి ప్రసాద్ కు బహుకరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సినీ నటుడు రచయిత తనికెళ్ళ భరణి ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ రికార్డ్ హోల్డింగ్ మౌంటెనీర్ కళావత్ పూర్ణ పాల్గొన్నారు. సేవానిరతికి పురస్కారాలెన్నో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్ పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా జడ్జిలను ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు. జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు”ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం. పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డును పులిపాటి అందుకున్నారు. అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు”ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్ ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు.2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే ఉత్తమ విద్యా సంస్థల అవార్డు ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి. ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని పులిపాటి అందుకున్నారు.

## ఘనంగా పండిట్ దీన్ జయంతి

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి

**తుర్కయంజాల్,సెప్టెంబర్ 25, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా రాగన్నగూడలో మహనీయుని చిత్రపటానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ ఆయన అందించిన అంత్యోదయ స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ చిట్టచివరి



వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించేలా పనిచేస్తుంది అనే గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాల బాల్ దేవ్ రెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, మల్లెల ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, గుండా కృష్ణ, ధార వెంకటేష్, నాగరాజు, దాసు, జ్ఞానేశ్వర్ చారీ, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పీ.ఏ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య చందానగర్ సర్కిల్ -21 ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో డీసీ శ్రీమతి శశిరేఖ , కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణఆచార ,సంస్కృతి,సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి

-ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి




**చౌటుప్పల్. సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య :**బానిసల కాలం నాటి ఆలోచనలను ప్రేరేపిస్తున్న మనువాదన్ని వ్యతిరేకించాలని మహిళా హక్కుల సాధనకి ఉద్యమించాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు అవ్వారు రామేశ్వరి పిలుపు నిచ్చారు. బుధవారం ఐద్వా చౌటుప్పల్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 13వార్డ్ లొ నిర్వహించిన బతుకమ్మ సందడిలో పాల్గొని ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటంలొ భూస్వాములను పెత్తందారులను వ్యతిరేకించి బతుకమ్మ వేడుకలలో స్వేచ్ఛగా ఆడి పడుకునే చైతన్యం కల్పించింది కమ్యూనిస్ట్ పార్టీ అని గుర్తు చేశారు. ఆ జ్ఞాపకాలను చేరిపివేసేందుకు బానిస కాలం నాటి మనువాదన్ని కొందరు ముందుకు తెస్తున్నారని తెలిపారు. మహిళలు చైతన్య వంతులై హక్కుల సాధనకి ఉద్యమించాలని పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలొ ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు దొడ్ల అండాలు, బత్తుల జయమ్మ,సభ్యులు సునంద, మహిళలు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ బాధితుల ధర్నాను జయప్రదం చేయాలి




**చౌటుప్పల్. సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య :** త్రిబుల్ ఆర్ బాధితులచే ఈనెల 27న యాదాద్రి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బూరుగు కృష్ణారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల్, నారాయణపురం మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశమును నిర్వహించారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అనేక రూపాలలో రాస్తారోకోలు, ధర్నాలు, ఎమ్మెల్యే, ఎంపీల దగ్గరికి వెళ్లిన ప్రయోజనం కనిపించట్లేదని వాపోయారు.ముఖ్యంగా ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ త్రిబుల్ ఆర్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగమని ఒక్కొక్కరికి రెండు, మూడు ఎకరాలు ఉన్నటువంటి పేద రైతులు మాత్రమే ఉన్నారని అన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా, ఇంకోచోట ఇంకోరకంగా గుర్తించారని తెలిపారు. అంతట పేద రైతులు ఉన్నారని అన్నారు.ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 27న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను వెంటనే మార్చాలని పేద రైతుల భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టడం జరుగుతుందని ఈ ధర్నాను అధిక సంఖ్యలో త్రిబుల్ ఆర్ బాధిత రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,గుంటోజు శ్రీనివాస చారి, నారాయణపురం సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్, సిపిఎం సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,సిపిఎం చౌటుప్పల, నారాయణపురం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,ఐతరాజు గాలయ్య, మండల నాయకులు ఆదిమూలపు నందీశ్వర్,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయజీ జయంతి వేడుకలు

భాజపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి
మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య:** హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీ ఎంతో కృషి చేశారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాజపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని లక్కారం శివాలయం సమీపంలో 56,57 బూతులలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ... భారతీయ జనసంగ్ అధ్యక్షుడు, సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు, హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ జి 1940 లో జాతీయ విధులు అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,శాగ చంద్రశేఖర్



రెడ్డి, దూడల బిక్షం గౌడ్, సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి,కట్ట కృష్ణ, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాండు, కడారి ఐలయ్య, గుండెబోయిన వేణు, అమృతం దశరథ,గుర్రం రవీందర్, వంగాల రమాకాంత్,కానుగు కొండల్,ఆకుల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, బి.రాజశేఖర్, బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్, గోపనబోయిన నరేష్, కనకాచారి, ఇటికాల దామోదర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, జి వెంకట్ రెడ్డి, కానుగు కె. శంకర్, జి .నరేష్, పి.నరేష్, సతీష్ యాదవ్, శివ, చరణ్, పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బిఆర్ఎస్ జిల్లా నాయకులు అందొజు శంకరాచారి
సంస్థాన్



**నారాయణపురం, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో కడపగండి, గంగమూల తండాలను సందర్శించి పత్తి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటల రైతులను తక్షణం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రి నరసింహ, మాజీ సర్పంచులు దేవీలాల్, కట్టెల బిక్షపతి, రాజు నాయక్, శ్రీను నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి తల్లి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ రెడ్డి నాయనమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా గంగిడి మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ , ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ , కార్యదర్శి నర్రి లక్ష్మీనరసింహ, నాయకులు గంజి సునీల్,పందుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ పండుగకు హాజరైన ఎమ్మెల్యే





**చౌటుప్పల్. సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం కైతపురం గ్రామంలో ముత్యాలమ్మ పండుగ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే హయత్ నగర్ ఎస్ ఎన్ ఆర్ కళా కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ డైరెక్టర్ కామిశెట్టి చంద్రశేఖర్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## నేడు తంగడిపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



**చౌటుప్పల్.సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి, చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగేడి పల్లి గ్రామంలో నేడు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజ్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వివక్షత చూపించకూడదు..

మహిళలను భాగస్వామ్యం చేస్తేనే దేశం పురోగతి.
మహిళలపై హింసను వ్యతిరేకించాలి.
స్త్రీ, పురుషుల మధ్య సమానత్వ భావన తేవాలి.
సిఐటియు బతుకమ్మ సంబరాలలో వక్తల పిలుపు
ఇష్టా కాలేజీ ప్రిన్సిపాల్ తులసి, నేత కే రాజయ్య..



**ప్రభాత సూర్య సంగాడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25:**సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇష్టా కాలేజ్ ప్రిన్సిపల్ తులసి, నేత కే రాజయ్య, రజిత, నర్సింగ్ కాలేజ్ లెక్చరర్ రత్నకుమారి తదితరులు హాజరై మాట్లాడారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషుల సమానత్వం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు, మహిళల పట్ల వివక్షత కూడదని, మహిళలపై చిన్న చూపు చూయించకూడదని వారు అన్నారు.మహిళల మీద రోజు రోజుకు హింస పెరుగుతుందని, దీనిని ప్రభుత్వాలు అరికట్టాలని వారు అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, ఈ శాతం ఇంకా బాగా పెరగాలని వారు ఆశించారు. మహిళల అభివృద్ధికి పాలకులు సహకరించాలని అన్నారు, మహిళల పట్ల వివక్షత భావన పోవాలని, స్త్రీ పురుషులు సమానం అనే భావన తేవాలని, ఈ భావన పాలకులే కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, హైమావతి, దుర్గ, వీరమని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాత సూర్య) :** ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి లో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల చేయకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు. విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో అట్టహాసంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వం
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25:** బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక గా నిలిచిందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ లోనిర్వహించిన అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, పూలతో అలంకరించి గౌరమ్మ కు పూజలు చేసి అటుకుల బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ,పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు . బతుకమ్మ పండుగ లో ప్రధానంగా పూలతో గౌరమ్మను పూజించడం ప్రత్యేకత అని ,ఇతర పండుగల మాదిరి నైవేద్యాల కంటే పూలనే దేవతారాధనకు సమర్పించడం బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే అటుకుల బతుకమ్మ లో కలెక్టర్, చిన్నారులు, మహిళలతో కలిసి పాటలు పాడి, ఆటలాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జెడ్పి సీఈవో స్వప్న, డిపిఓ సాయిబాబా,కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి , పంచాయతీ రాజ్ శాఖ మహిళా ఉద్యోగులు, చిన్నారులు, ఇతరశాఖల మహిళా ఉద్యోగులు తదితర పాల్గొన్నారు.

# పత్తి పంటపై రైతులకు అవగాహన



**మర్రిగూడ సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** మండలంలోని వివిధ గ్రామాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు మునుగోడు బి వేణుగోపాల్ గారు సందర్శించి పత్తిలో ఆకుమాడు తెగులు మరియు ఎండు తెగులు వచ్చినట్టుగా గమనించడం జరిగింది ఆకుమాడు తెగులు మరియు ఎండు తెగులు నివారణ చర్యలు:ఆకుమాడు తెగులు మరియు ఎండు తెగులు కొన్ని ప్రాంతాలలో పత్తి పంట పై సోకినది. ఈ అనుకూల వాతావరణ పరిస్థితులలో మిగతా ప్రాంతాలలోని పత్తి పంటకు సోకే అవకాశం కలదు. కావున రైతులు వర్షాలు కురవడం ఆగిన తర్వాత పత్తి చేలలో వారి పంట పై తెగులు ఆశించే అవకాశం ఉన్నందున వెంటనే రైతులు స్పందించి శిలీంధ్రనాశిని మందులను సూచించిన మోతాదులో పిచికారి చేసుకోవాలి అని తెలియజేయడమైనది. ఈ తెగుళ్లు వేడి, తేమ మరియు వర్షాకాల పరిస్థితులలో ఎక్కువగా కనిపిస్తుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు అలాగే వర్షాలు పడి పంటచేలలో తేమ ఎక్కువ కాలం ఉన్నప్పుడు ఈ తెగుళు ృ సోకే అవకాశం ఉంది. ఆరంభంలో ఆకులపై చిన్న, అసమాన్యమైన గోధుమ-గాఢ గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి. తీవ్రంగా వచ్చినప్పుడు చిన్న మచ్చలు కలసి పెద్ద మచ్చలుగా మారి ఆకులు ఎండిపోవడానికి దారితీస్తాయి. తెగులు అనుకూల వాతావరణంలో ముందుగానే ఆకులు ఎండిపోవడం వల్ల కిరణజన్య సంయోగ క్రియ తగ్గి దిగుబడులు పడిపోతాయి. అనుకూల పరిస్థితులు తేమ ఎక్కువగా ఉండటం (80 పైగా). మోస్తరు ఉష్ణోగ్రత (20-28 వర్షం లేదా నీరుపారుదల వల్ల ఆకులపై ఎక్కువ సేపు తడిగా ఉండటం. గుబురుగా ఉన్న పంట మరియు గాలి ప్రసరణ తగ్గడం. నివారణ చర్యలు మొదటి దఫా (కార్బెండజిమ్ంమాంకోజెబ్) కాంబినేషన్ 2.5 గ్రాములు/ లీటర్ వారం రోజులలో రెండవ దఫా ప్రొపికోనజోల్ 25 ఏ 0.1 (1 మి.లీ/లీటర్) లేదాజి (టెబ్యూకోనాజోల్ ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్) కాంబినేషన్ 0.6 గ్రాము/ లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయవలెను. ఎండు తెగులు నివారణకు రైతులు మొక్కల అడుగు భాగాలలో మొదళ్ల వద్ద కార్బెండజిమ్ లీటరు నీటికి రెండు గ్రాములు లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదళ్ల వద్ద మందు ద్రావణం పోయవలెను. తెగులు సోకిన మొక్కలకే కాకుండా వాటి చుట్టూ ఉన్న ఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఈ మందు ద్రావణాన్ని మొక్క మొదలు భాగంలో స్ప్రేయర్ నాజిల్ తీసి పోయవలెను. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సహస్ మరియు ఏఈఓ శ్రీలత , రైతులు పాల్గొనడం జరిగింది

## రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**నల్గొండ సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి రెడ్డి జాగృతి ఆధ్వర్యంలోని నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ ఆటపాట ఆడారు. దీంతో నాగార్జున కళాశాల ప్రాంగణమంతా మహిళలతో నిండిపోయింది. పూలతో పులకరించిపోయింది. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. వీటిని తిలకించడానికి పట్టణ ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇక కళాకారుల తమ ఆటపాటలతో ఉర్రూతలూగించారు . చిన్నపిల్లల నుంచి పెద్ద వారు సైతం బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఈ బతుకమ్మ ఈసంబరాలలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, మహిళా నేతలు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకులు కొట్టం మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జ జగన్మోహన్ రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షులు అలుగుబెల్లి రామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాదే సైదిరెడ్డి, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, మందడి సంధ్యారెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, మైల మురళీధర్ రెడ్డి, రామిడి శ్రావణి రెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, కోమటిరెడ్డి అరుణ రెడ్డి, గుండ్రెడ్డి వెంకట్రెడ్డి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, బీరం స్వాతి రెడ్డి, జినుగు జ్యోతి రెడ్డి, కేతిరెడ్డి కవితా రెడ్డి, నామి రెడ్డి వెంకట్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, దుబ్బరూప, బతుకమ్మ సంబరాల రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రపంచ రేబిస్ డే సందర్భంగా వెట్ వ్యూ పెట్ క్లినిక్ ఉచిత వ్యాక్సిన్

ప్రపంచ రేబిస్ డే సందర్భంగా యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఏర్పాటు
జయభేరి పార్క్ కొంపల్లి ఉచితంగా వెట్ వ్యూ పేట్ క్లినిక్ కార్యక్రమం
సేవ చేయాలనే దృక్పథంతోనే డాక్టర్లు సుజాత, దినేష్, మోహిత్ క్యాంపు ఏర్పాటు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాత సూర్య) :**రేబిస్ వ్యాక్సినేషన్ ని ప్రముఖ వ్యక్తి లూయిస్ పాస్టర్ కనుగొన్నారు. అతను సెప్టెంబర్ 28న పరమపదించారు. కావున అదే సెప్టెంబర్ 28 నుండి గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం వరల్డ్ రేబిస్ డే నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వైద్యుడు దినేష్, మోహిత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇండియాలో రేబిస్ కారణంగా 35 % మనుషులు చనిపోతున్నారు. కావున ప్రతి ఒక్కరు యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ నీ జంతువులకు, కుక్కలకు, పిల్లులకు ఇప్పించవలసిందిగా కోరుతున్నారు. తద్వారా జంతువులు, హ్యూమన్ రేబిస్ వల్ల మరణం లేకుండా ఆరోగ్యంగా ఉండగలంమని అన్నారు. రేబిస్ డే సందర్భంగా సెప్టెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు వెట్ వ్యూ పెట్ క్లినిక్ ద్వారా ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ జయభేరి పార్క్ కొంపల్లి లో ఉచితంగా ఇవ్వబడుతుందని ప్రతి ఒక్కరు తమ కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించవలసిందంగా డాక్టర్లు సుజాత, దినేష్, మోహిత్ కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మహాదేవ్ సేవ ట్రస్ట్ కూడా ఎప్పుడు అండగా ఉంటుందని వైద్యులు తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలు ఆగవు!

గ్రేటర్ నోయిడా/న్యూఢిల్లీ

వస్తు సేవల పన్ను(జీఎస్టీ)లో సంస్కరణలు ఇకపైనా కొనసాగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ప్రజలపై పన్నుల భారం మరింత తగ్గుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థ బలం పుంజుకుంటుందని అన్నారు. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు దేశ ఆర్థిక రంగానికి కొత్త రెక్కలు తొడుగుతున్నాయని వ్యాఖ్యానించారు. సంస్కరణల విషయంలో బలమైన సంకల్ప శక్తి మనకు ఉందని ఉద్ఘాటించారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజకీయ స్థిరత్వం కొనసాగుతుండడం సానుకూల అంశాలని వివరించారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లో ఇంటర్నేషనల్ ట్రేడ్ షో%-%2025ను మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం పన్నుల భారాన్ని క్రమంగా తగ్గిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తోందని అన్నారు. జీఎస్టీలో ఇటీవలే కొత్త సంస్కరణలు తీసుకొచ్చామని, దీనివల్ల దేశ ప్రజలకు ఈ ఏడాది రూ.రెండున్నర లక్షల కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని వివరించారు. నేడు దేశమంతా 'జీఎస్టీ ఆదా ఉత్సవాన్ని' గర్వంగా నిర్వహించుకుంటోందని వ్యాఖ్యానించారు. ఇది ఇక్కడితో ఆగదని, ప్రజల ఆశీస్సులతో జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ ఇంకా ఏం చెప్పారంటే...

**అవరోధాలే మనకు కొత్త దారులు**

"గత ప్రభుత్వాలు పాలనలో విఫలమయ్యాయి. అప్పటి నిర్వాకాలను కప్పిపుచ్చుకోవడానికి మా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలపై విపరీతంగా పన్నులు విధించారు. ట్యాక్స్ లూటీ జరిగింది. ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. 2047 నాటికి 'పూర్తిగా అభివృద్ధి చెందిన భారత్' మన లక్ష్యం. ఆ దిశగానే దేశం పరుగులు తీస్తోంది. అంతర్జాతీయంగా పలు సవాళ్లు, అవరోధాలు ఉన్నప్పటికీ మన దేశం ఆకర్షణీయమైన ప్రగతి సాధిస్తోంది. అవరోధాలు మనకు అడ్డంకి కాదు. అవే మనకు కొత్త దారులు చూపిస్తున్నాయి. రాబోయే దశాబ్దాల కోసం ఇప్పుడే బలమైన పునాది వేస్తున్నాం. మన సంకల్పం ఆత్మనిర్భర్ భారత్. మన అవసరాలు తీర్చుకోవడానికి ఇతరులపై ఆధారపడడం కంటే నిస్సహాయత ఇంకేమైనా ఉంటుందా? రోజురోజుకీ మారుతున్న నేటి ప్రపంచంలో ఇతర దేశాలపై ఆధారపడితే అభివృద్ధి విషయంలో మనం రాజీపడాల్సి వస్తుంది. అందుకే మనం స్వయం సమృద్ధి సాధించాలి. మనం వాడుకొనే ప్రతి వస్తువూ ఇక్కడే తయారు కావాలి. మేడ్ ఇన్ ఇండియా సరుకులే మనం కొనుగోలు చేయాలి.

**రష్యాతో స్నేహబంధం బలోపేతం**

రష్యాతో మన స్నేహబంధం కాలపరీక్షకు నిలిచింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఈసారి ఇంటర్నేషనల్ ట్రేడ్ షోలో రష్యా సైతం భాగస్వామి. ఈ కార్యక్రమం ద్వారా రష్యాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటాం. రష్యా భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో ఏకే%-%203 రైఫిళ్ల తయారీ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఉత్తరప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నాం.
ఇక్కడ బ్రహ్మోస్ క్షిపణులు, ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే ప్రారంభమైంది. దేశంలో స్వావలంబనను బలోపేతం చేసే విధానాలు రూపొందించాలని వ్యాపారులు, వాణిజ్యవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను కోరుతున్నా. సైనిక దళాలకు అవసరమైన ఆయుధాలు, రక్షణ వ్యవస్థల కోసం విదేశాలపై ఆధారపడడం తగ్గించుకోవాలి. మనకు కావాల్సినవి మన దేశంలోనే తయారు చేసుకుందాం. సైన్యం వాడుకొనే వస్తువులు, ఆయుధాలపై మేడ్ ఇన్ ఇండియా ముద్ర ఉండాల్సిందే" అని ప్రధాని మోదీ వివరించారు.

**ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టండి**

భారత ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టా లని అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు మోదీ చెప్పారు. దేశంలో ఈ రంగంలో వ్యాపారాభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం ఆహార శుద్ధి రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి అనుసంధాన పథకాలు ప్రవేశపెట్టామని, మెగా ఫుడ్ పార్కులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వీటివల్ల ఆహార శుద్ధి సామర్థ్యం 20 రెట్లు పెరిగిందని, ఎగుమతులు రెండు రెట్లు పెరిగాయని ఉద్ఘాటించారు. గురువారం ఢిల్లీలో 'వరల్డ్ ఫుడ్ ఇండియా' నాలుగో ఎడిషన్ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. శుద్ధి చేసిన ఆహారాన్ని నిల్వ చేయడానికి పర్యావరణహిత బయో డిగ్రేడబుల్ ప్యాకేజింగ్ తయారీలో సైతం పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు.

**విద్యుత్ ఉత్పత్తి అత్యవసరం**

విద్యుత్ ఉత్పత్తి ప్రాధాన్యతను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. 21వ శతాబ్దంలో ఏ దేశమైనా వేగంగా ప్రగతి సాధించాలంటే విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవడం అత్యవసరమని స్పష్టంచేశారు. గురువారం రాజస్తాన్‌లోని బనస్వర జిల్లాలో ఆయన పర్యటించారు. రూ.1.22 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.42,000 కోట్లతో నిర్మించనున్న అణు విద్యుత్ ప్రాజెక్టు కూడా ఉంది. ఈ సందర్భంగా బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు.
కాంగ్రెస్ పాలనలో విచ్చలవిడిగా విద్యుత్ ఉండేదని, గ్రామాల్లో కనీసం ఐదు గంటలు కూడా కరెంటు సరఫరా అయ్యేది కాదని చెప్పారు. తగినంత విద్యుత్ లేకపోవడంతో కొత్త పరిశ్రమలు ఏర్పాటు కాలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. నేడు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికీ విద్యుత్ సరఫరా అవుతోందని, ప్రజల జీవనం సులభతరంగా మారిందని అన్నారు. క్లీన్ ఎనర్జీలో ముందంజలో ఉన్న దేశాలు విజయవంతమైన దేశాలుగా కీర్తినందుకుంటాయని స్పష్టంచేశారు. బనస్వర జిల్లాలో 'పీఎం%-%కుసుమ్' పథకం లబ్ధిదారులతో ప్రధాని మోదీ సంభాషించారు. రైతుల అనుభవాలు అడిగి తెలుసుకున్నారు.

**నేడు బిహార్ పథకం ప్రారంభం**

బిహార్‌కు సంబంధించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను మోదీ శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి రూ.10,000 చొప్పున బదిలీ చేస్తారు. మొత్తం రూ.7,500 కోట్లు విడుదల చేయబోతున్నారు. మహిళల సాధికారత, స్వావలంబనే లక్ష్యమని బిహార్ ప్రభుత్వం వెల్లడించింది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డెలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ–పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి



1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ–సికింద్రాబాద్, న్యూఢిల్లీ–హౌరా, ఢిల్లీ–పుణే, ముంబయి–ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా–ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్–2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్–414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్–2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ–414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్–2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ



స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్–1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## రైలు నుంచి అగ్ని వర్షం

న్యూఢిల్లీ

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) అరుదైన ఘనత సాధించింది. ఇంటర్మీడియెట్ రేంజ్ అగ్ని–ప్రైమ్ క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా పరీక్షించింది. బుధవారం జరిగిన ఈ పరీక్షలో స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్(ఎస్ఎఫ్‌సీ) సైతం పాలుపంచుకుంది. అయితే, ఈ పరీక్ష ఎక్కడ చేపట్టారన్నది రక్షణ శాఖ బహిర్గతం చేయలేదు. స్థిరమైన ప్రదేశం నుంచి కాకుండా పట్టాలపై పరుగులు తీస్తున్న రైలు నుంచి మిస్సైల్‌ను పరీక్షించడం భారత క్షిపణి తయారీ రంగంలో ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు. క్షిపణులను దేశంలో ఎక్కడికైనా రైలులో సులభంగా తరలించే సామర్థ్యాన్ని భారత్ సాధించడం గమనార్హం. తదుపరి తరం అగ్ని–ప్రైమ్ మిస్సైల్ పరిధి 2,000 కిలోమీటర్లు. ఈ పరీక్ష విజయవంతం కావడం పట్ల రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తంచేశారు. రైలు నెట్‌వర్క్ నుంచి ఆయుధ వ్యవస్థను ప్రయోగించే సామర్థ్యం కలిగిన అతికొద్ది దేశాల జాబితాలో భారత్ సైతం సగర్వంగా చేరిందని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా డిజైన్ చేసిన రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని%-%ప్రైమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా పరీక్షించినట్లు స్పష్టంచేశారు. అతి తక్కువ సమయంలోనే మిస్సైల్‌ను ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించి, ప్రయోగించే సత్తా మన సొంతమని ఉద్ఘాటించారు. ఈ మేరకు రాజ్‌నాథ్ సింగ్ గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు.

**అత్యాధునిక క్షిపణి**

అగ్ని–ప్రైమ్ క్షిపణి అత్యాధునికమైనదని రక్షణ శాఖ వెల్లడించింది. అగ్ని బాలిస్టిక్ క్షిపణుల శ్రేణిలో దీన్ని అభివృద్ధి చేశారు. ఇందులో నూతన తరం కమ్యూనికేషన్ వ్యవస్థలు, రక్షణ యంత్రాంగం ఉన్నట్లు పేర్కొంది. గ్రౌండ్ స్టేషన్ నుంచి క్షిపణిని నియంత్రించవచ్చని స్పష్టంచేసింది. భవిష్యత్తులో రక్షణ దళాల్లో రైలు ఆధారిత ఆయుధ వ్యవస్థలు, క్షిపణులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలియజేసింది. అగ్ని–ప్రైమ్ క్షిపణి పరీక్ష కార్యక్రమంలో డీఆర్‌డీఓ, ఎస్ఎఫ్‌సీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. 'రోడ్ మొబైల్ వేరియెంట్' అగ్ని%-%ప్రైమ్ క్షిపణులను ఇప్పటికే రక్షణ దళాల్లో ప్రవేశపెట్టారు. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్–పాకిస్తాన్ మధ్య ఘర్షణ జరిగిన తర్వాత నాలుగున్నర నెలల్లోగా రైలు ఆధారిత మొబైల్ లాంచర్‌తో మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**గేమ్ చేంజర్**

అగ్ని–ప్రైమ్ పరీక్ష కోసం రైలును ప్రత్యేకంగా రూపొందించారు. సాధారణ రైళ్లు ప్రయాణించే పట్టాలపైనే ఇది పరుగులు తీస్తుంది. శత్రు దేశాల రాడార్లు గుర్తించకుండా క్షిపణిని రైలు లోపల దాచిపెట్టి తరలించవచ్చు. వర్షం, ఎండ, చలి వంటి వాతావరణ పరిస్థితుల్లోనూ తరలించే అవకాశం ఉండడం మరో ప్రత్యేకత. దేశవ్యాప్తంగా రైలు నెట్‌వర్క్ ఉండడం సైన్యానికి కలిసొచ్చే అంశం. క్షిపణులను రైలు ద్వారా ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. ఇదొక 'గేమ్ చేంజర్' అని డీఆర్‌డీఓ వర్గాలు స్పష్టంచేశాయి. రష్యా, చైనా తదితర దేశాలు రైలు ఆధారిత మొబైల్ మిస్సైల్ వ్యవస్థలను అభివృద్ధి చేసుకున్నాయి. అణుశక్తి సంపన్న దేశమైన భారత్ బహుళ రీతుల్లో క్షిపణులను ప్రయోగించే సామర్థ్యాన్ని సొంతం చేసుకోవడం గమనార్హం.

## పార్టీ పరిశీలకులతో అగ్రనేతలు భేటీ

న్యూఢిల్లీ

కాంగ్రెస్‌ని బలోపేతం చేసి.. ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుంది. అందులో భాగంగా ఏఐసీసీ పరిశీలకులతో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గేతోపాటు అగ్రనేత రాహుల్ గాంధీ సమావేశం కానున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం 22 మంది పరిశీలకులతో వారు భేటీ అవనున్నారు. ఈ భేటీకి తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరుకానున్నారు. మరో వైపు.. బిహార్ రాజధాని పాట్నా వేదికగా బుధవారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేసింది. అలాగే మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. భవిష్యత్తులో ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టవలసిన చర్యలపై చర్చించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల సీఎంలు, పీసీసీ అధ్యక్షులు, కీలక నేతలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హాజరయ్యారు. ఇక మరికొద్ది రోజుల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగనుంది. ఈ రాష్ట్రంలో తన సత్తా చాటాలని ఆ పార్టీ భావిస్తోంది. ఆ క్రమంలో ఇప్పటికే ఆ రాష్ట్రంలో 15 రోజుల పాటు ఎంపీ రాహుల్ గాంధీ యాత్ర చేపట్టి పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపారు. ఇంకోవైపు ఓట్ల చోరీ అంశాన్ని ప్రజల్లోకి ఆయన బలంగా తీసుకు వెళ్తున్నారు. తద్వారా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి.. ఎండగట్టేందుకు ఎంత ప్రయత్నం చేయాల్లో.. అంతా రాహుల్ గాంధీ చేస్తున్నారన్న విషయం అందరికి తెలిసిందే.

## నూతన తేజస్సు

న్యూఢిల్లీ



భారత వైమానిక దళం(ఐఏఎఫ్) మరింత శక్తివంతంగా మారనుంది. అత్యాధునిక యుద్ధ విమానాల రాకతో ఐఏఎఫ్ కొత్త తేజస్సును సంతరించుకోనుంది. ఏకంగా 97 తేజస్ ఎంకే%-%1ఏ తేలికపాటి యుద్ధ విమా నాల(ఎల్‌సీఏ) కొనుగోలుకు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)తో భార త రక్షణ శాఖ గురువారం ఒప్పందం కుదు ర్చుకుంది. ఈ ఒప్పందం విలువ పన్నులు మినహా రూ.62,370 కోట్లు.
తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ నెల రోజుల క్రితమే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఒప్పందం ప్రకారం.. 2027%-%28 నుంచి యుద్ధ విమానాల అప్పగింత ప్రారంభమవు తుంది. ఆరేళ్లలోగా మొత్తం విమానాలను రక్షణ శాఖకు హెచ్‌ఏఎల్ అప్పగించాల్సి ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో 68 ఫైటర్ జెట్లు, 29 ట్విన్ సీటర్ విమానాలు ఉన్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించాయి.

**ఏటా 11,750 మందికి ఉద్యోగాలు, ఉపాధి**

ప్రభుత్వ రంగంలోని హెచ్‌ఏఎల్‌తో ఇలాంటి భారీ ఒప్పందం కుదుర్చుకోవడం ఇది రెండోసారి. 2021 ఫిబ్రవరిలో రూ.48,000 కోట్లతో 83 తేజస్ ఎంకే%-%1ఏ ఫైటర్ జెట్ల కొనుగోలు కోసం హెచ్‌ఏఎల్‌తో రక్షణ శాఖ ఒప్పందం చేసుకుంది. 2021 కంటే ఈసారి తయారు చేయబోతున్న ఫైటర్ జెట్లు మరింత ఆధునికమైనవి. ఇందులో 64 శాతం దేశీయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానమే ఉంటుంది. అదనంగా 67 పరికరాలు చేర్చ బోతున్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌ను చేర్చనున్నారు. ప్రతి ఏటా ప్రత్యక్షంగా, పరోక్షంగా 11,750 మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తా యని అంచనా. మొత్తం ఆరేళ్లపాటు ఒప్పందం అమల్లో ఉంటుంది. ఆత్మనిర్భర్ లక్ష్యాని కి ఇదొక ప్రతీక అని అధికార వర్గాలు అభి వర్ణించాయి. ఆరు దశాబ్దాలకుపైగా సేవ లందించిన మిగ్%-%21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలుకుతూ వాటి స్థానంలో తేజస్ ఎంకే%-%1ఏ ఫైటర్ జెట్లను ప్రవేశపెట్టబో తున్నారు.

**నేడు మిగ్%-%21 జెట్లకు వీడ్కోలు**

ఘనమైన చరిత్ర కలిగిన మిగ్%-%21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలికే సమయం వచ్చేసింది. శుక్రవారం బైబై చెప్పబో తున్నారు. చండీగఢ్‌లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వేదిక కానుంది.

# సర్కారు చేతికి మెట్రో రైలు

-మొదటిపేజీ తరువాయి

టీ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మరో రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి ప్రభుత్వం ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో ఇది కీలకంగా మారనుంది. ఈ నిర్ణయం అమలుకు తదుపరి కార్యాచరణ ప్రారంభిస్తున్నామని, ఇది పూర్తయితే దేశంలో ఉన్న 23 మెట్రోలలో ప్రైవేటు రంగం చేతిలో ఉన్న ఒకే ఒక మెట్రో కూడా ప్రభుత్వం చేతికొచ్చినట్లు అవుతుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

**రెండో దశకు అడ్డంకిగా మారకూడదని...**

వచ్చే మూడేళ్లలో మెట్రో రైలు రెండో దశను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని... కేంద్రానికి డీపీఆర్ పంపింది. అయితే మొదటి దశ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్నందున ఆ సంస్థతో అవగాహనకు రావాలని కేంద్రం సూచించడంతో పాటు పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఒప్పందం చేసుకోవడానికి ఎల్ అండ్ టీ అంగీకరించకపోవడంతో... రెండో దశకు అడ్డంకిగా మారకూడదన్న ఉద్దేశంతో మొదటి దశను ప్రభుత్వమే తీసుకోవాలని నిర్ణయించింది. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎల్ అండ్ టీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అవి ఓ కొలిక్కి వచ్చిన తరువాత గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రమణ్యన్, సంస్థ సీఎండీ సలహాదారు డి.కె.సేన్, ఎల్ అండ్ టీ మెట్రో రైలు హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ కె.వి.బి.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు ఎన్.వి.ఎస్.రెడ్డి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మెట్రో రైలు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలకశాఖ కార్యదర్శి ఇలంబర్తి తదితరులు పాల్గొన్నారు. మొదటి, రెండో దశ కలిపి నిర్వహణ తదితర అంశాలపై చర్చించిన తరువాత మొదటి దశ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి కొనుగోలు చేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీనికి ఎల్ అండ్ టీ కూడా అంగీకారం తెలిపింది.



**రెండో దశలో ఈక్విటీ భాగస్వామిగా ఉండేందుకు ఎల్ అండ్ టీ నిరాకరణ**

సమావేశం అనంతరం ప్రభుత్వం, మెట్రో రైలు గ్రూపు నుంచి ఓ ప్రకటన విడుదలైంది. దీని ప్రకారం.. హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో పెరుగుతున్న ప్రజా రవాణా డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని రెండో దశ ఏ, బీ కింద ఎనిమిది లైన్లతో మొత్తం 163 కి.మీ. దూరం అదనపు మెట్రో నిర్మాణానికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం పలు దఫాలుగా సమీక్షించింది. మొదటి దశ ప్రైవేటు చేతిలో ఉండగా, రెండో దశ ప్రభుత్వం చేపడుతుందని... రెండింటినీ కలిసి సమీకృత నిర్వహణకు ఒప్పందానికి (డెఫినెటివ్ అగ్రిమెంట్) రావాలని కేంద్రం సూచించింది. ఇది జరిగితేనే తదుపరి ప్రక్రియను ప్రాసెస్ చేయగలమని పేర్కొంది. దీంతోపాటు రెండో దశలో కేంద్ర ప్రభుత్వం తరపున జాయింట్ వెంచర్‌గా పాల్గొనాలని ఎల్ అండ్ టీని కేంద్రం కోరింది. అయితే రెండో దశలో భాగస్వామిగా ఉండటానికి గానీ, మొదటి రెండు దశలు కలిపి నిర్వహించడానికి అంగీకారం తెలుపుతూ ఒప్పందంపై సంతకం చేయడానికి గానీ ఎల్ అండ్ టీ అంగీకరించలేదు. మెట్రో రైలులో తమ వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి లేదా కేంద్రానికి విక్రయించడానికి ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో 2014 నవంబరు నుంచి నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సీనియర్ అధికారులతో కలిసి ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో చర్చించారు. మెట్రో రైలు విస్తరణ రెండో దశలో ఈక్విటీ భాగస్వామిగా ఉండాలని సీఎం కోరగా... ఎల్ అండ్ టీ ఛైర్మన్ అంగీకరించలేదు. మొదటి, రెండో దశ సమీకృత నిర్వహణ ఒప్పందంపై సంతకం చేయాలని సీఎం కోరారు. ఇందులో ఆదాయం, నిర్వహణ వ్యయంలో ఎవరి వాటా ఎంత అన్నదానికి ప్రత్యేక మెకానిజం కూడా ఉంది. అయితే రెండు దశల మధ్య రైళ్ల నిర్వహణ, ఆదాయం, నిర్వహణ వ్యయం వాటాలపై ప్రత్యేక యంత్రాంగానికి మెకానిజం తదితర అంశాల్లో ఉన్న ఆందోళనల కారణంగా సంతకం చేయలేమని ఎల్ అండ్ టీ ఛైర్మన్ పేర్కొన్నారని ప్రకటనలో ప్రభుత్వం వివరించింది. కేంద్ర ప్రభుత్వం రెండో దశ మెట్రోను ప్రాసెస్ చేయడానికి వీలుగా ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ముందుకు తెచ్చారు. మొదటి దశలో తమకు ఉన్న వాటా మొత్తం విక్రయిస్తామని, దీనివల్ల మొదటి దశ మొత్తం ప్రభుత్వానికే చెందుతుందని పేర్కొన్నారు.

**మరో రూ.5,900 కోట్లు చెల్లించాలన్న ఎల్ అండ్ టీ**

తమ వాటా మొత్తం విక్రయిస్తామని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ప్రతిపాదించిన తరువాత ఆర్థికపరమైన అంశాలు, ఆస్తుల విలువ తదితరాలపై చర్చ జరిగింది. మెట్రో రైలుకు ఉన్న రూ.13 వేల కోట్ల అప్పును ప్రభుత్వం తీసుకొని, తమ ఈక్విటీ విలువగా రూ.5,900 కోట్లు చెల్లించాలని సుబ్రమణ్యన్ కోరారు. 2022 జులై 22న జరిగిన అనుబంధ కాన్సెన్సస్ అగ్రిమెంట్ ప్రకారం రూ.మూడు వేల కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.900 కోట్లు మాత్రమే ఇచ్చారని, మరో రూ.2,100 కోట్లు చెల్లించాల్సి ఉందన్న అంశం చర్చకు వచ్చింది. విస్తృతంగా చర్చించిన తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి రెండో దశ ఆమోదం పొందడానికి వీలుగా రూ.13 వేల కోట్ల అప్పును ప్రభుత్వం తీసుకోవడంతోపాటు మెట్రో రైలులో ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ కింద రూ.రెండు వేల కోట్లు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం మొదటి దశ మెట్రో రైలును టేక్‌ఓవర్ చేయడానికి తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు.

# స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున తమకు రాజకీయంగా ఉపయోగపడే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందుగా జరపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అందుకే ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, 18 నుంచి 21 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేసేందుకు ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత మళ్లీ వారం, పది రోజుల్లోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు చేస్తోంది.

**నేడు సీఎంతో ఉన్నతస్థాయి అధికారుల భేటీ?**

శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ డా.సృజన, ఇతర అధికారులు సమావేశం కానున్నట్టు అధికార వర్గాల సమాచారం. బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవోలపైనే చర్చ ఉంటుందనే ప్రచారం సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి సీఎం స్పష్టత తీసుకుంటారని చెబుతున్నారు. శుక్రవారమే అటు బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో 42 శాతం, పంచాయతీరాజ్ శాఖ ద్వారా బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై ప్రత్యేక జీవోలు విడుదల అయ్యే అవకాశం ఉందని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి.

**జీఓలు జారీ కాగానే...**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవోతోపాటు, ఎన్నికల తేదీని తెలియజేస్తూ ప్రభుత్వం అధికారిక లేఖ అందజేసిన వెంటనే కార్యరంగంలోకి దూకేలా ఎస్ఈసీ సన్నాహాలు పూర్తి చేసినట్టు సమాచారం. సర్కార్ నుంచి సమాచారం అందిన వెంటనే ఎన్నికలు ఏర్పాట్లపై ఎస్ఈసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పీఆర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు అధికార వర్గాల సమాచారం. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి చీఫ్ సెక్రటరీ కూడా హాజరై, ఆయా శాఖల వారీగా ఎన్నికల సన్నద్ధతను సమీక్షించనున్నట్టు తెలుస్తోంది.

**గతంలో 3 దశలు... ఇప్పుడు 2 దశల్లోనా?**

గతంలో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు మూడు దశల్లో జరగగా...ఈసారి రెండు విడతల్లోనే పూర్తిచేసే ఆలోచనతో ఎస్ఈసీ ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్టుగా ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసుకొని, ఎన్నికల సిబ్బంది ఎంపిక, శిక్షణ, ఎన్నికల మెటీరియల్ ప్రింట్ చేసి, మార్గదర్శకాలు, ఇతర పుస్తకాల ముద్రణ, తదితరాల తయారీ, గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు తమ వెబ్‌సైట్‌లోని టీ%-%పోల్‌లో సిద్ధం చేసి పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఎస్ఈసీకి ఉత్తర్వులు అందగానే ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కానుంది. రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల తేదీలు మినహా ఎన్నికల నిర్వహణకు సంబంధించి మిగతా సమస్యలేవీ లేనందున ఎస్ఈసీ సంసిద్ధంగా ఉన్నట్టుగా ఆ వర్గాలు వెల్లడించాయి.

# ఇక గ్రూప్%-%2, గ్రూప్%-%3 నియామకాలు!

హైదరాబాద్

గ్రూప్%-%1 ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల తుది జాబితా విడుదల కావడం.. ఒకట్రెండు రోజుల్లో నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో గ్రూప్%-%2, గ్రూప్%-%3 ఉద్యోగ నియామకాల ప్రక్రియకు కూడా ముందడుగు పడినట్టయ్యింది. ఉద్యోగ నియామకాల్లో అవరోహణ విధానాన్ని అనుసరించాలనే ఉద్దేశంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ముందుగా గ్రూప్%-%1 ఉద్యోగ నియామకాలు పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే గ్రూప్%-%2, అనంతరం గ్రూప్%-%3 ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా గ్రూప్%-%2, గ్రూప్%-%3 ఫలితాలు విడుదల చేసినా, నియామకాలు చేపట్టలేదు. తాజాగా గ్రూప్%-%1 నియామకాలకు న్యాయపరమైన చిక్కులు దాదాపు వైదొలగడంతో అర్హుల తుదిజాబితా కమిషన్ విడుదల చేసింది. మొత్తం 563 ఖాళీలకు గాను 562 ఉద్యోగాలు భర్తీ కాగా.. ఒక పోస్టును హైకోర్టు ఆదేశాలతో విత్‌హెల్డ్‌లో పెట్టారు. పోస్టు కోడ్‌ల వారీగా గ్రూప్%-%1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల జాబితాను బుధవారం అర్ధరాత్రి విడుదల చేయగా.. దసరా పండుగలోపు ఆయా అభ్యర్థులకు నియామక పత్రాలను సైతం అందించనుంది.

**ముందుగా గ్రూప్%-2...**

%రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 783 గ్రూప్%-%2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ప్రాథమిక జాబితాను ఇప్పటికే ప్రకటించిన టీజీపీఎస్సీ, అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కూడా దాదాపు పూర్తి చేసింది. వివిధ కేటగిరీల్లో అభ్యర్థుల కొరతను సైతం అధిగమించేందుకు అర్హులైన మెరిట్ అభ్యర్థులను తిరిగి విడుదల చేస్తూ వారి ధ్రువపత్రాలను సైతం పరిశీలించింది. పరిశీలన ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో వాటిని విశ్లేషించుకున్న తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించి తుది అర్హుల జాబితాను విడుదల చేయనుంది. అతి త్వరలో తుది జాబితా విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ వర్గాలు చెబుతున్నాయి.




' ఆ తర్వాత గ్రూప్%-%3 కేటగిరీలోని 1,388 ఖాళీలకు సంబంధించి అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభించనుంది. గ్రూప్%-%3 కేటగిరీలోని ఉద్యోగాలకు ప్రాథమికంగా అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ ఆర్నెల్ల క్రితమే విడుదల చేసింది. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తేదీలు సైతం ప్రకటించగా.. గ్రూప్%-%1 ఫలితాలపై హైకోర్టులో కేసు నమోదు కావడంతో పరిశీలన ప్రక్రియకు బ్రేక్ వేసింది. ప్రస్తుతం గ్రూప్%-%1 అంశం కొలిక్కి రావడంతో గ్రూప్%-%3 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు సైతం టీజీపీఎస్సీ అతి త్వరలో తేదీలను ప్రకటించనుంది. రెండు వారాల పాటు పరిశీలన నిర్వహించాల్సి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అవసరమైతే కొంత సమయం తీసుకొని వేగవంతంగా పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తారని తెలుస్తోంది. వచ్చే నెలాఖరుకల్లా గ్రూప్%-%3 తుది జాబితా సైతం వెలువడే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.

## తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు.

**తమిళనాడు విద్యావిధానం దేశానికి అనుసరణీయం**

మద్రాస్ స్టేట్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ నాడు తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం నేడు అనుసరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ.. కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారని, ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణలో తాము విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారని ప్రశంచారు.

**స్కిల్,, స్పోర్ట్స్ వర్సిటీలు తెచ్చాం**

తెలంగాణలో యువతలో నైపుణ్యం పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ గుర్తుచేశారు. 'తెలంగాణలో ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభించాం. ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారు. అందులోకి సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్లను తీసుకున్నాం. స్పోర్ట్స్ అకాడమీని కూడా ఏర్పాటు చేస్తున్నాం. తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తాం. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ%-%తమిళనాడు తీసుకుంటాయి. మోదీ, అమిత్ షాతో అది సాధ్యం కాదు'అని సీఎం పేర్కొన్నారు.

**వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్**

అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదువుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణలోని 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'గతంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవి. మేం వారంతా వేర్వేరని అనుకోవడం లేదు. అందుకే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట చదువుకుంటారు. ప్రతి స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నాం. 1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారు. డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదు. అందుకే టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ( అఖీఇ) అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఇటీవలే నూతన విద్యా విధానం తీసుకువచ్చాం. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నాం. తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయి. తమిళనాడు, తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్ ఇవ్వనున్నాయి. నాలెడ్జ్ హబ్ కానున్నాయి. విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం. విద్యను విప్లవంగా మేం భావిస్తున్నాం'అని తెలిపారు.

## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ జైలుకెళ్లక తప్పదు

దిల్లీ

ఫార్ములా–ఈ రేస్ కేసులో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కచ్చితంగా జైలుకెళ్తారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కేసులో ఆయనకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలున్నాయన్నారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి దిల్లీకొచ్చిన మహేశ్‌కుమార్‌గౌడ్ గురువారం ఇక్కడి తెలంగాణభవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వారు అడిగిన పలు ప్రశ్నలకు స్పందించారు. "భారత రాష్ట్ర సమితి నాలుగు ముక్కలైంది. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఇంకేం చూసి ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తారు? కవితది పూర్తిగా ఆస్తుల పంచాయితీ. ఆమె పార్టీ పెట్టినా ప్రయోజనం ఉండదు. కేసులున్న ఆమెను కాంగ్రెస్‌లో చేర్చుకొనే అవకాశమేలేదు. ఫోన్ ట్యాపింగ్ అతిపెద్ద కేసు. అందరి ఫోన్ కాల్సు రికార్డు చేశారు. అందులో నాది, రేవంత్‌రెడ్డి ఫోన్లు కూడా ఉన్నాయి. నేను వాడిన జియో సిమ్ కార్డు కాల్స్ రికార్డు చేయాలని ఆ సంస్థకు అప్పటి ప్రభుత్వం లేఖ ఇచ్చింది. ప్రస్తుత దర్యాప్తులో ఆ విషయం బయటపడింది.

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి బాగుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మా పార్టీ జెండా ఎగరడం ఖాయం. ఈ సీటు కోసం సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్‌యాదవ్, బొంతు రామ్మోహన్‌తోపాటు పలువురు పోటీపడుతున్నారు. ప్రస్తుతం సర్వేలు చేస్తున్నాం. అందులో ఎవరు ముందుంటే వారికి సీటిస్తాం.

ఆక్రమణదారులకు తప్పితే హైడ్రాతో సామాన్యులకు ఇబ్బంది లేదు. ప్రభుత్వ స్థలాలు, నాలాలు ఆక్రమించినవారే ఇప్పుడు దాన్ని చూసి భయపడుతున్నారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రా పనిచేస్తోంది.

పార్టీకి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంశాన్ని హైకమాండ్ చూసుకుంటుంది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాం.

ప్రభుత్వం 42% రిజర్వేషన్ల జీవో విడుదల చేస్తుంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ త్వరలో ప్రభుత్వం జీవో జారీ చేసే అవకాశం ఉంది. జీవో ఇచ్చాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సర్కారు ఆలోచిస్తోంది. రేవంత్‌రెడ్డి ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉంటారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో రేవంత్‌రెడ్డి పాత్ర ఉంది. నేను కూడా ఏడాది కాలంలో పీసీసీ అధ్యక్షుడిగా ఎంతో పనిచేశాను. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్తున్నాం" అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

## ఎన్నికలే ఎజెండా..

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కేడర్‌తో జరుగుతున్న సమావేశాల వివరాలను కేటీఆర్ వివరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను చేరుకునేలా పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని కేసీఆర్ ఆదేశించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి రిజర్వాయర్ ఎత్తు పెంపుతో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగే నష్టం గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. బనకచర్ల లింకు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభు త్వం అనుసరిస్తున్న వైఖరితో రాష్ట్రానికి జరిగే నష్టంపై బీఆర్ఎస్ పోరాడక తప్పదని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై సీబీఐ ప్రాథమిక సమాచార సేకరణ ప్రారంభించిందనే వార్తల నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్ ఎదుట వాదన వినిపించిన తరహాలోనే ముందుకు వెళ్లాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది.

**స్థానిక ఎన్నికలపై టెలి కాన్ఫరెన్స్**

రేపోమాపో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే వార్తల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు గురువారం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువుల కొరత మొదలుకుని బతుకమ్మ పండుగ ఏర్పాట్ల వరకు ప్రభుత్వం అన్ని అంశాల్లోనూ విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. స్థానిక ఎన్నికలను సవాల్‌గా తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని, ఊరూరా పార్టీ ఆధ్వ ర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించాలని కేటీఆర్ ఆదేశించారు.

# డ్రగ్సును తరిమికొట్టండి
# డ్రగ్స్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం

అమీన్పూర్ సిఐ నరేష్
యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు.
సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య.
విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలి:ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్.
ఇష్ట కాలేజీ సదస్సులో వక్తలు



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో పటేల్ గూడా లోని ఇష్ట కాలేజీలో సదస్సు జరిగింది. ఈ సదసు కు ముఖ్యఅతిథిగా అమీన్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు, డ్రగ్స్కు అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సురహిత సమాజ నిర్మాణం కోసం అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు చినిస్తాయని , లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు, ఆశయాలను సాధించలేరని అన్నారు. యువత డ్రక్షకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థులు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్, న్యాయవాది విజయ్, కాలేజి డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి తదితరులు మాట్లాడారు. పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫిజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కనక మామిడి నరేందర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు హఫీజ్ పేట్ గ్రామంలో నీ వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , యాదగిరి గౌడ్ ,బాలింగ్ గౌతమ్ గౌడ్ ,సంజీవరెడ్డి, స్నేహితులు, బంధుమిత్రులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సామాన్య ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి, నిరుపేదలకు చేయుత నందించే ఈ లాంటి వారు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. స్థానికంగా వివేకానంద వృద్ధాశ్రమం లో అన్నదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి జన్మదినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు.ఈ వేడుకలో నేతలు, స్థానిక ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కనక మామిడి నరేందర్ గౌడ్ అందరి ప్రేమాభిమానాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటిజన్స్ లకు ఓల్డ్ ఏజ్ కిట్స్ అందజేత

చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్, సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య** :రాచకొండ కమీషనరేట్, అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ సీపీ ఆదేశాల మేరకు గోల్డెన్ కేర్ అనే కార్యక్రమం లో భాగంగా "కేర్ ఫర్ దోస్ ఊ కేర్డ్ అస్" అనే టాగ్ లైన్ తో గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని పేదవారైన సీనియర్ సిటిజన్స్ కు చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ చౌటుప్పల్ చేతులమీదుగా ఓల్డ్ ఏజ్ కిట్స్ అందించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై లు కే. యాదగిరి, డి. నర్సిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**మునుగోడు, సెప్టెంబర్ 25( ప్రభాత సూర్య):** మునుగోడు మండల వ్యాప్తంగా దసరా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి..ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు..మండల కేంద్రంలోని శ్రీ శ్రీశ్రీ శివరామ ఆలయములో 4 వ రోజు కాత్యాయని దేవి గ అమ్మవారు దర్శనం ఇచ్చారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,అర్చకులు శ్రీరామోజు మహేష్ బొల్లోజు శ్రీకాంత్ చారి, తిరందాసు ప్రవీణ్ కుమార్,ప్రణీత్, మాలాధారులు,భక్తులు పాల్గొన్నారు..

## బడా బాబుల కోసం పేద రైతులను బలి చేయొద్దు

ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలి
భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇవ్వాలి.
27న సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి
సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25:** త్రిబుల్ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చి రైతులకు న్యాయం చేయాలనీ సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు నేడు సిపిఎం ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం లోని మారేపల్లి, రాంపూర్ తండా, శివ్వన్న గూడెం గ్రామాలలో ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం అయ్యారు. పచ్చని పంటలు పండే ఈ చేను వదిలి మేము ఎలా బ్రతకాలని సిపిఎం నాయకులతో రైతులు అన్నారు. మా జీవనదారం అయినా పొలాలు విడిచి మేము ఉండలేమన్నరు. మా ప్రాణాలు వదులుతాము కానీ భూములు వదులుకోమన్ని రైతులు అన్నారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ లో పెద్దల భూముల కోసం పేద రైతులను బలి చేయొద్దనీ ప్రభుత్వంను హెచ్చరించారు..ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలనీ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.రైతులు ధైర్యం గా ఉండాలని, మీకు అండగా సిపిఎం ఉంటుందని అన్నారు.పెద్దల భూములు కాపాడుటకు మండలంలో అత్యధిక, బలహీన వర్గాల, పేదల భూములే పోతున్నాయి. ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేధన్నారు. అలైన్ మెంట్ మార్చకుంటే అడ్డుకుందామని చెప్పారు. త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని, తప్పనిసరి పరిస్థితుల్లో భూములు తీసుకోవాల్సి వస్తే భూమికి బదులు భూమి కొనివ్వాలని, బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆపీస్ వద్ద త్రిబుల్ ఆర్ బాధితుల పక్షాన సీపీఐ (ఎం) చేపట్టనున్న ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్ జిల్లాలో అనేక ప్రాజెక్టుల కింద ఇప్పటికే భూములు కోల్పోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నింజ్, నేషనల్ హైవే, పలు అభివృద్ధి పనుల పేరుతోటి భూములు గుంజుకొని రైతులను రోడ్డుపాలు చేస్తా ఉన్నారు ఇప్పుడు త్రిబుల్ ఆర్ పేరుతో సన్న చిన్నగా రైతుల భూములను తీసుకొని నోటికాడు బుక్కను లాగేస్తున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల రైతుల జీవనాదారమైన భూములకు భూమికి భూమి,మార్కెట్ రేటు కు నాలుగింతలు పెంచి ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు భూములు పోతున్నయని ఇప్పటికే మనోవేదనకు గురవుతున్నారు . భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు జరిపాలి ఎక్కడ కూడా ప్రభుత్వం సభలు జరపకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తుందని అన్నారు రైతులందరూ సంఘటితమై ఈ నెల 27వ తేదీన జరిగే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటి సభ్యులు కృష్ణ మండలం కార్యదర్శి రాజయ్య, రైతులు పరమేష్, వినోద్, విఠల్ ముకుంద రెడ్డి, బింసింగ్, లాలు నాయక్, శివ రాములు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి నియామకం



**చౌటుప్పల్. సెప్టెంబర్ 25. ప్రభాత సూర్య:** పి ఏ సి ఎస్ చౌటుప్పల్ పర్సన్ ఇన్చార్జి చైర్మన్గా చింతల దామోదర్ రెడ్డి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం గురువారం కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంఘంలో 11 మందికి పి ఐ సి మెంబర్లుగా ఆర్డర్ ఇచ్చారు. వీరిలో భారెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దుర్కా కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్ రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూర, దౌడీ బాలరాజు, దుబ్బాక శశిధర్ రెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు చింతల దామోదర్ రెడ్డిని ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చేనెల 7న సంఘ కార్యాలయావరణలో సంఘ సర్వసభ సమావేశంను జరుపుటకు తీర్మానం చేశారు.

## మరో 2 రోజుల వానలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## మద్దూరు సీహెచ్ సీలో ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రభాత సూర్య)** మద్దూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య సేవలతో పాటు ఆర్థోపెడిక్, ఈఎన్ టీ, అప్తమాలాజీ లాంటి ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డు, డ్రగ్ స్టోర్ గదులను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులు తల్లులతో కలెక్టర్ మాట్లాడి ఆ చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని ఆస్పత్రిలో వారానికి రెండు రోజులు ఆర్థోపెడిక్, ఈఎన్ టీ వైద్య నిపుణులను పిలిపించి వైద్య సేవలు అందించాలన్నారు. గురువారం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అర్థో వైద్య నిపుణునితో మాట్లాడి అర్థో కు సంబంధించిన రుగ్మతలతో ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు. వచ్చే నెల నుంచి ఆర్థోపెడిక్, ఈ ఎన్ టీ సేవలతో పాటు అప్తమాలాజీ వైద్య సేవలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్ కు కలెక్టర్ సూచించారు. అలాగే ఆస్పత్రికి మంజూరైన ఎక్స్ రే యూనిట్ ను తొందరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రి రెండో అంతస్తులో వినియోగంలో లేని రెండు విశాలమైన వార్డులలో ఫ్లోరింగ్ పనులను కాడా నిధుల నుంచి పూర్తి చేయించేందుకు ప్రతిపాదించాలని కలెక్టర్ చెప్పారు. అలాగే ఆస్పత్రి లోని వార్డుల్లో నేమ్ బోర్డులను మార్చి, ఏ వార్డులో ఏ విభాగం వైద్యులు ఉంటారని తెలిపేలా బోర్డులు ఏర్పాటు ఆస్పత్రి లో లోఓల్టేజి సమస్య ను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో పావని, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు పాలభిషేకం




**పెబ్బేరు సెప్టెంబర్ 25 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకుగాను పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ ఆవరణలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు.అనంతరం కాలనీ ప్రజలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీ అభివృద్ధి కృషి చేసినందుకు కాలనీ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రేమపేరుతో నమ్మించి అత్యాచారం

**నల్గొండ :** హైదరాబాద్లోని తార్నాకలో దారుణం జరిగింది. ప్రేమ పేరుతో ముగ్గురు మైనర్ బాలికలను యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు ముగ్గురు యువ కులు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలకు మాయమాటలు చెప్పి.. సదరు యువకులు బడి ఎగ్గొట్టేలా చేశారు. ఆ యువకుల మాటలు నమ్మిన బాలికలు స్కూల్లో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. శనివారం యాదగిరిగుట్టకు దైవ దర్శనానికి తీసుకెళ్లి.. అక్కడ ముగ్గురు బాలికలపై ఆ యువకులు అత్యాచారానికి ఒడిగట్టారు. అనంతరం బాలికలను హైదరాబాద్లో వదిలిపెట్టి పరారయ్యారు. సాయంత్రం తార్నాకకు తిరిగొచ్చాక జరిగిన సంఘటనపై తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు బాలికలు. బాలికల పేరెంట్స్ ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు అల్వాల్ పోలీసులు. వారిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికలను మోసం చేసిన యువకులలో ఉఊఓఅ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు, షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ, పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్ ఉన్నట్టు గుర్తించారు పోలీసులు. కాగా, ఈ ముగ్గురు నిందితులతో పాటు.. లాడ్జి ఓనర్ను అదుపులోకి తీసుకున్నారు

## ఉద్యోగాలకు వెయిటేజ్

**హైదరాబాద్ :** ఆర్టీసీలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు డ్రైవర్లు, శ్రామిక్, ఇతర క్యాటగిరిలా వారిగా ఉద్యోగులు ఉన్నాయి. ఇందులో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు, ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు 30% వెయిటేజ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత ఏఐటీయూసి అధ్యక్షుడు టి.దివా కర్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ఆర్టీసీ సంస్థకు లాభాలు రావడంలోనూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందడంలోనూ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.